నేడు కొడంగల్‌లో మంత్రుల పర్యటన

కొడంగల్,అగష్టు 24ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రులు మహేందర్‌రెడ్డి,శ్రీనివాస్‌గౌడ్‌లతో పాటు శాసనమండలి డిప్యూటీ చెర్మేన్ బండ ప్రకాష్,ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డిలు శుక్రవారం కొడంగల్‌లో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ తెలిపారు.ఎమ్మెల్యేగా రెండవ సారి పట్నం నరేందర్‌రెడ్డికి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చిన సందర్భంగా అలాగే మంత్రిగా పట్నం మహేందర్‌రెడ్డి ప్రమాణం చేసి మొదటిసారి కొడంగల్ నియోజక వర్గ కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉదయం10 గంటలకు పట్టణ శివారులోని బండల ఎల్లమ్మ దేవాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్‌ర్యాలీ ఉంటుందన్నారు.అనంతరం మధ్యాహ్నం 1 గంటకు పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేయనున్న సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

రైలు కింద పడి ఉపాధ్యాయుడు ఆత్మహత్య

ఘట్‌కేసర్, ఆగష్టు 24, ప్రభాతవార్త: అవమానం భరించలేక ఓ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయుడు రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ హనుమాన్‌నగర్‌కాలనీకి చెందిన పాలోజు వెంకటాచారి (70) పీర్జాదీగూడ మున్సిపల్ కార్పొ ్రేషన్ పరిధిలోని ఓప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు. కాగా బుధవారం పాఠశాలలో 5వ తరగతి విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడనే ఆరోపణలతో ప్రిన్సిపాల్‌తో పాటు విద్యార్థిని తల్లిదండ్రులు వెంకటాచారిపై దాడి చేసి కొట్టారు. సాయంత్రం తిరిగి అతని ఇంటికి వచ్చి దూర్భషలాడి అవమానించారు. దీంతో తీవ్ర మనస్థాపం చెంది ఇంటి నుంచి వెళ్లిపోయాడు. గురువారం మధ్యాహ్నం ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ ఎన్ఎఫ్‌సీనగర్‌ల మధ్య మాధవ రెడ్డి వంతెన సమీపంలో గుర్తుతెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక రైల్వేగేట్ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో సికింద్రాబాద్ నుంచి జీఆర్‌పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుని వివరాలు సేకరించి శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

చేవెళ్ల ప్రాణహిత ప్రాణం తీసింది కెసిఆర్

-9 ఏండ్లు గడిచినా..చుక్కా నీరు తేవడం చేతగానీ సీఎం
-సామాజిక న్యాయం జరగాలంటే..కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టాలే
-సన్నాహక సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

వికారాబాద్‌లో సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

వికారాబాద్,ఆగష్టు 24, ప్రభాతవార్త:

చేవెళ్ల ప్రాణహిత ద్వారా జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పిస్తే..నేటి సీఎం కేసీఆర్ చేవెళ్ల ప్రాణహిత ప్రాణం తీశారని టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. 26న చేవెళ్లలో జరిగే ప్రజాగర్జన సభకు తరలిరావాలని కోరుతూ.. గురువారం పట్టణంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాడు చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును రూ.10 వేల కోట్లతో పనులు చేపట్టడం జరిగిందని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ప్రాజెక్టును రద్దు చేసి జిల్లా ప్రజలకు సాగు, తాగు నీరు రాకుండా చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి 9 ఏండ్లు పూర్తి చేసుకున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు ఆచరణకు నోచుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు పనులకు ఆంధ్రా సీఎం జగన్మోహన్‌రెడ్డి కాలు అడ్డం పెడుతున్నాడని, సీఎం కేసీఆర్ అంటున్నారని, అలాంటి వ్యక్తిని ప్రగతి భవన్‌కు పిలిచి పంచభక్ష పరమాన్నాలు ఎందుకు పెట్టారో జిల్లా ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వికారాబాద్ పట్టణం విషయానికి వస్తే..నాడు కేంద్ర మంత్రి స్వర్గీయ జైపాల్‌రెడ్డి వికారాబాద్ పట్టణాన్ని శాటిలైట్ సిటీ కింద ఎంపిక చేసి 3 వేల కోట్లు మంజూరు చేశారని, 120 కోట్లు మొదటి విడతగా నిధులు మంజూరు ఇచ్చి అభివృద్ధి పర్చారని, టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మిగతా నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని గుర్తు చేశారు. కేసీఆర్ ఉద్యమ నాయకుడని చెప్పుకొంటారని, నిజమైన ఉద్యమ నాయకుడికి కట్టు బట్టలు తప్ప మరేమి ఉండవని, నేడు కేసీఆర్ లక్షల కోట్లకు అధిపతి అని ఆరోపించారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఉద్యమం చేశాడా..తెలంగాణ ను దోచుకున్నాడో అర్థం కావడం లేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం లేదని, సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. రాను న్న ఎన్నికల్లో ఈ ప్రాంతం నుంచి ప్రసాద్‌కుమార్‌ను గెలిపించాలని, మాజీ మంత్రి డాక్టర్ ఎ.చంద్రశేఖర్ సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారని, జహీరాబాద్ నుంచి చంద్రశేఖర్ రానున్న అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉంటారని వెల్లడించారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ నెల 26న చేవెళ్లలో జరిగే ప్రజా గర్జన సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గే హాజరై ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు టి.రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ, నాయకులు కిషన్‌నాయక్, అనంత్‌రెడ్డి, శ్రీనివాస్, రఘుపతిరెడ్డి, రెడ్యానాయక్, పెండ్యాల అనంతయ్య మురళి తదితరులు పాల్గొన్నారు.

ముఖం చాటేసిన వరుణుడు

-వానలేక ఎండుతున్న పంటలు

-నీళ్ల సౌకర్యం లేని రైతులు ఆశలు వదిలేసుకుంటున్నారు

ధారూర్ ఆగస్టు24,ప్రభాతవార్త : వర్షాలు కురవకపోవడంతో అనేక రకాల పంటలు వాడుముఖం పట్టగా రైతులు ఆకాశంవైపు చూస్తున్నారు.ప్రారంభంలో కురిసిన వర్షాలతో మురిసిపోయి రైతాంగం సాగు చేసిన పంటలు..వర్షాలు లేక మలమాలా మాడిపోతున్నాయి.తలజట్టుకు వచ్చిన మొక్కజోన్న ,పత్తి మొక్కలు ఇతర పంటలు వాడుపోతున్నాయి.వానలు రాక రైతుల్లో ఆందోళన మొదలైంది.ఎండుతున్న పంటలతో ఆందోళన చెందుతున్న రైతులు ఆకాశానికేసి చూస్తున్నారు.చేతికొచ్చిన పంటలు మట్టిలో కలిసిపోయే దుస్థితి ఏర్పడిందని రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.వానాకాలంలో మండల వ్యాప్తంగా పంటలు వరి 4520,మొక్కజోన్న 2107,పత్తి 14030,కంది 4292 ఎకరాలు సాగు చేశారు.ప్రస్తుతం పత్తి,మొక్క జోన్న రైతులు పరిస్థితి అంతంత గానే ఉంది.కాని గడిచిన 30 రోజుల నుంచి వానల్లేకవే పంటలు ఎండిపోతున్నాయి.మొక్క వాడిపోతోందని ఆకురాలి పోతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కొద్దిరోజుల ఇలాంటి పరిస్థితే కొనసాగితే ఆశలు వదులుకోవాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోవడం చూసి రైతన్నలు కంట నీరు పెడుతున్నారు.దిగుబడి సైతం గణనీయంగా పడిపోతుందని చెబుతున్నారు.

ప్రభుత్వమే ఆదుకోవాలి : రైతు నర్సింలు (నాగారం గ్రామం)

మూడు ఎకరాల్లో మొక్కజోన్న పంట సాగుచేశాను,వర్షాలు లేక పంట పూర్తిగా దెబ్బ తింది.ఏమి చేయాలో తెలియని పరిస్థితి.పంటల పెట్టుబడి కోసం దొరికిన చోట అప్పులు చేశాం.అప్పులు ఎలా తీర్చాలో తెలియటం లేదు.ప్రభుత్వం ఆదుకోవాలి

దేశంలోనే తెలంగాణ పోలీసులు నెంబర్ వన్

- రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ
- మైలార్‌దేవ్‌పల్లి ఆధునిక పోలీస్‌భవనాన్ని ప్రారంభించిన మంత్రి, డీజీపీలు
- ప్రెండ్లీ పోలీసింగ్, శాంతిభద్రతలే లక్ష్యంగా తెలంగాణ పోలీస్
- షీ టీం, భరోసా సెంటర్ల ఏర్పాట్ల ద్వారా మహిళలకు భద్రత

పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ, తదితరులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :

ప్రజల కోసమే పోలీసులు ఉన్నారని, శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే ముందంజలో ఉన్నారని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ నియోజక వర్గం పరిధిలో మైలార్‌దేవ్‌పల్లి టౌన్‌లో నూతనంగా నిర్మించిన అత్యాధునిక పోలీస్‌స్టేషన్ భవనాన్ని గురువారం హోంమంత్రి మహమూద్ అలీ, డీజీపీ అంజనీకుమార్, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ రహమత్ బేగ్ తదితరులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తెలంగాణ స్టేట్ ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్ సహకారంతో సుమారు 2 ఎకరాల సువిశాలమైన స్థలంలో రూ.4.5 కోట్ల వ్యయంతో మైలార్‌దేవ్‌పల్లిలో నూతనంగా నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రెండ్లీ పోలీస్ వ్యవస్థ, శాంతి భద్రతలే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ ముందు స్థాయిలో ఉందని కితాబు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ లా అండ్ ఆర్డర్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఎక్కడైతే శాంతిభద్రతలు బాగుంటాయో అక్కడికే పెట్టుబడులు ఎక్కువగా వస్తాయని తద్వారా ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నడుం బిగించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడడంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మెరుగైన పోలిసింగ్ కోసం ప్రభుత్వం పోలీస్‌శాఖకు పోలీస్ భవనాలు, వాహనాలు, మ్యాన్ పవర్, వెల్ఫేర్ తదితర సహాయసహకారాలు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో ఐటీ, సైబర్ నేరాలను అరికడుతున్నట్లు తెలిపారు. ఎప్పుడు లేని విధంగా 33 శాతం మహిళా సిబ్బంది పోస్టులను భర్తీ చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో నేరాలను నియంత్రించటంలో తెలంగాణ పోలీసులు పూర్తిగా విజయవంతమయ్యారన్నారు. దేశంలో ఎక్కడాలేని భద్రత మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కొనసాగుతుందన్నారు. దేశంలోనే 64శాతం సీసీ పుటేజీలు మన రాష్ట్రంలోనే పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ నిర్మాణానికి సహాయ సహకారాలందించిన టీఎస్ఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ నర్సింహ్మారెడ్డిని హోంమంత్రి సత్కరించారు. అదేవిధంగా సైబరాబాద్ కమీషనరర్ స్టీఫెన్ రవీంద్ర హోంమంత్రిని, చేవేళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డిని, ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, భవన కాంట్రాక్టర్ అమరేందర్, నాయకులు తదితరులుపాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

-శంకుస్థాపనలు..మంత్రి మల్లారెడ్డి
-సుమారు 4కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు
-బిఆర్ఎస్‌లో చేరిన పలువురు నాయకులు, మహిళలు
-స్వంత నిధులతో ఆలయాలు, సిసి రోడ్ల నిర్మాణాలకు భూమి పూజలు

సింగాయిపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, తదితరులు

శామీర్‌పేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వివిధ వార్డులలో సుమారు 4కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, మోడల్ ధోభీఘాట్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని సింగాయిపల్లి, హకీంపేట్-ఫేజ్-11, తూంకుంట, మందాయిపల్లి, పోతాయిపల్లి, దేవరయాంజాల్, ఉప్పరిపల్లి (వివిధ వార్డుల లో) గ్రామాల్లో మంత్రి సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అదే విధంగ మంత్రి ఆయా గ్రామాల్లో ఆయన స్వంత నిధులతో ఆలయాల నిర్మాణాలకు, సిసి రోడ్లు నిర్మాణంకు ఖర్చు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హకీంపేట్-ఫేజ్-11కాలనీలో పలువురు మహిళలు మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధితో పాటు, సంక్షేమ పథకాల అమలు చేస్తుందన్నారు. హకీంపేట్‌లో విద్యుత్ సమస్యను పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే విద్యుత్ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించాలని, మున్సిపల్‌లో 25లక్షల రూపాయల చెక్కు కూడ ఉందని వెంటనే వారికి ఇవ్వాలని మంత్రి సూచించారు. హకీంపేట్-ఫేజ్-11లో భారీ ఎత్తున మహిళలు బిఆర్ఎస్‌లో చేరారన్నారు. డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి కాగానే సిసి రోడ్లు కూడ నిర్మాణం పనులు పూర్తి చేస్తానని అన్నారు. ఆలయాల నిర్మాణ పనులకు, సిసి రోడ్ల నిర్మాణాలకు స్వంత నిధులు ఇస్తున్నట్లు మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. తూంకుంట, పోతాయిపల్లి, మందాయిపల్లి, దేవరయాంజాల్, ఉప్పరిపల్లి గ్రామాల్లో ఆలయాల నిర్మాణాలకు, మరమ్మతు పనులకు స్వంత నిధులు ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. పలువురు వివిధ కుల సంఘాలకు, వారి కులవైవాలకు, ఆలయాల నిర్మాణాలకు తన స్వంత నిధులు ఖర్చు చేసి పూర్తి చేయటం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి వివిధ కుల సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇన్‌చార్జి సిహెచ్ మహేందర్‌రెడ్డి, కమిషనర్ జైతురామ్, కౌన్సిలర్లు కె.సురేశ్, బి.రాజుయాదవ్, జి.లక్ష్మికృష్ణారెడ్డి, కె.ఉమఅంజనేయులు, ఇ.ఉమశ్రీనివాస్, పి.నర్సింగ్‌రావుగౌడ్, కె.నర్సింగ్ రావుగౌడ్, యాదమ్మనర్సింగ్, టి,హరిబాబు, పి.పాండు, నియోజకవర్గ నాయకులు ఎం.శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపిలు నాలిక యాదగిరి, బి.చంద్రశేఖర్‌యాదవ్, శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, తూంకుంట మున్సిపాల్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, శామీర్‌పేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మూడుచింతలపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జి.మల్లేశ్‌గౌడ్, మండల కోఆప్షన్ సభ్యులు గౌసోపా, పలువురు మున్సిపల్ కోఆప్షన్‌సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యేలు

షాద్‌నగర్, ఆగస్టు 24,ప్రభాతవార్త : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గురువారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మర్యాదపూర్వకంగా కలుసుకొని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మరోసారి అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చే ఎన్నికల్లో షాద్‌నగర్ గడ్డపై విజకేతనం ఎగరవేయాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను ఆశీర్వాదించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో పాటు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహితం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

ముఖ్యమంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యేలు అంజయ్యయాదవ్, జైపాల్‌యాదవ్‌లు

పాతనేరస్థుడు రిమాండ్..నిందితునిపై 60 కేసులు

ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్న సొత్తును ప్రదర్శిస్తున్న మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ

ఘట్‌కేసర్, ఆగష్టు 24, ప్రభాతవార్త: చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు పాత నేరస్థులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మల్కాజ్‌గిరి డీసీపీ డి.జానకీ తెలిపారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చోరీల వివరాలు, నిందితుల నేరచరిత్రను తెలియజేశారు. ఘట్‌కేసర్‌తో పాటు పలు పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో దొంగతనాలకు పాల్పడిన నిందితుడు తుర్పాటి ప్రసాద్ అలియాస్ జగన్ (30)ను ఘట్‌కేసర్ బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా చోరీల విషయాలు బహిర్గగతం చేసినట్లు తెలిపారు. అతని వదద్ద నుంచి 8 తులాల బంగారం, 6 తులాల వెండి అభరణాలు, రూ.4,600లు నగదును స్వాధీనం చేసుకున్నామని డీసీపీ తెలిపారు. ఖమ్మం జిల్లా పేనుబల్లి మండలం బంజారా గ్రామం బుడగజంగాల కాలనీకి చెందిన ప్రసాద్ కుత్బుల్లాపూర్ కృష్ణానగర్ కాలనీలో ఉంటూ తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్నాడని అతనిపై వివిధ పోలీస్‌స్టేషన్లలో 60 కేసులు ఉన్నాయని, గతంలో వరంగల్ జిల్లాలో జరిగిన చోరీ కేసుల్లో రెండు పీడీ యాక్ట్ కింద జైలుకు వెళ్లి వచ్చాడని తిరిగి దొంతగనాలకు పాల్పదుతుండటంతో పోలీసులకు మరోసారి చిక్కాడని పేర్కొన్నారు. ఈకేసులో నిందితున్ని పట్టుకొని చోరీ సొత్తును రికవరీ చేసిన ఘటకేసర్ సీఐ మహేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, డీఐ వెంకటేశ్వర్లు, క్రైమ్ సిబ్బంది శంకర్, శ్రీనివాస్, అనిరుద్, లక్ష్మీకాంత్‌లను డీసీపీ జానకీ, ఏసీపీ నరేశ్‌రెడ్డిలు అభినందించారు. పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి ఇంటితాళాలు పగులగొట్టి చోరీలకు పాల్పదుతున్న ఇద్దరురు పాతనేరస్థులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి బంగారు, వెండి అభరణాలు, నగదును స్వాధీనం చేసుకున్నామని డీసీపీ జానకీ తెలిపారు. ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డు వెంకటాపూర్ కమాన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు నంబర్‌ప్లేట్‌లేని బైక్‌పై వచ్చి పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారు జల్సాలకు అలవాటు పడి ఇళ్లలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు నిర్దారించారు. నిందితుల నుంచి రూ.3.5 లక్షల విలువైన 12.08 గ్రాముల బంగారు అభరణాలు, 30 తులాల వెండి అభరణాలు, సెల్‌ఫోన్లు, బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు జవహరనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆదర్శనగర్ కాలనీకి చెందిన కొసెడిగ నాగేశ్, బొంత రాజశేఖర్‌పై చోరీ కేసులు ఉన్నాయని చౌదరిగూడ,పోచారం,దేవన్‌పల్లి, కామారెడ్డి పీఎస్‌లలో కేసులు ఉన్నాయని తెలిపారు. చోరీ కేసుల్లో ప్రధాన నిందితుడు రాజశేఖర్‌పై 31 చోరీ కేసులు ఉన్నాయని నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ తెలిపారు.

26న మెగా ప్లాంటేషన్ కార్యక్రమం

పరిగి ఆగస్టు24,ప్రభాతవార్త :

ఈనెల 26న నిర్వహించనున్న మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అవెనూనయ ప్లాంటేషన్‌కు ప్రాధాన్యతను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సామూహిక హరితోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం పరిగి మండలంలోని మున్సిపల్ మరియు గ్రామీణ ప్రాంతంలో విరివిగా మొక్కలు నాటేందుకు ఎంపిక చేసిన స్థలాలలో తీసిన గుంతలను శనివారం రోజున మున్సిపల్ పరిధిలో కేటాయించిన లక్ష్యం మేరకు ఐదు వేల మొక్కలు నాటేందుకు సిద్ధం కావాలన్నారు.అవెన్యూ ప్లాంటేషన్‌కు ప్రాధాన్యతను ఇచ్చి పెద్ద సైజు గల నాణ్యమైన మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. ప్రతి మొక్కకు ఆధారంగా కర్రను పెట్టాలని అన్నారు.ఇంకా రెండు రోజులే సమయం మిగిలి ఉన్నందున గుంతలు తవ్వే పనులన్నీ పద్ధతి ప్రకారంగా పూర్తి చేసుకోవాలని అన్నారు.

పరిగి మండల పరిధిలోని సాలె పూలమాటతండాలోని 10 ఎకరాల అటవీ భూమిలో లక్ష్యం మేరకు 30వేల మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వే పనులను ఎంపిపి అరవింద రావుతో కలిసి పరిశీలించారు.జాతీయ రహదారికి ఇరువైపులా ఆకర్షణీయంగా పెద్ద సైజు మొక్కలు నాటాలని అన్నారు.గత తొమ్మిది సంవత్సరాలుగా హరితహారంలో మొక్కలు నాటినప్పటికిని అవెన్యూ ప్లాంటేషన్ కింద హైవేకు ఇరువైపులా చెట్లు లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.పూడూరు నుండి పరిగి వెళ్లే జాతీయ రహదారికి ఇరువైపులా గుంతలు తవ్వే పనులకు కలెక్టర్ పరిశీలించారు.ఈ నెల 26న నిర్వహించనున్న సామూహిక హరితోత్సవంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్‌కు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.రెండు నుండి మూడు వరసలలో గుంతలు తవ్వి పద్ధతి ప్రకారంగా మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.రోడ్డుకు ఇరువైపులా మొలిచిన గడ్డిని గ్రాస్ కట్టర్‌తో తొలగించాలని వరుస క్రమంలో గ్యాప్ లేకుండా నాణ్యమైన పెద్దసైజు మొక్కలను జాతీయ రహదారికి ఇరువైపులా నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరిగి ఎంపిపి అరవింద రావు,మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్,పరిగి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్,డిపిఓ తరుణ్ కుమార్,మండల స్పెషల్ ఆఫీసర్ సుధారాణి,పరిగి ,పూడూర్ ఎంపిడిలు ,తహసీల్దారులు,ఎంపిలు,ఏపిలు,తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి

కీసర,ఆగస్టు24,ప్రభాతవార్తః

సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు.గురువారం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు సాయిమహిమ కాలనీలో మున్సిపల్ సాధారణ నిధులు 10 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనుల ను శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతతో వేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు.వేగంగా పనులు చేపట్టి త్వరగా ప్రజలకు అందు బాటులోకి తేవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్,,కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి,,కో ఆప్షన్ సభ్యులు షఫీ,సాయిమహిమ కాలనీ అధ్యక్షులు రాపోలు ప్రవీణ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కర్నాటక ఎమ్మెల్యే

దౌల్తాబాద్, ఆగస్టు 24ప్రభాతవార్తః

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆదేశాలతో ఎమ్మెల్యే ప్రవాస్ యోజనలో భాగంగా గురువారం దౌల్తాబాద్ మండలంలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కర్నాటక రాష్ట్రం కుందాపూర్ ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సంసిద్ధం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగు చెందారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ అధికారమే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సతీశ్ ముదిరాజ్, కూరవెంకటయ్య, కుంద్రు నర్సిములు, పూనంచంద్‌లాహోటి, రమేశ్, కే. చంద్రప్ప, మోహన్‌రెడ్డి, అశోక్, మొగులప్ప, బుగ్గప్ప, జంబులప్ప, రాజశేఖర్, నర్సింహారెడ్డి, సత్యప్ప, గోపాల్, వెంకటప్ప, రాములు, సురేశ్, అశోక్, వెంకట్, శ్రీశైలం, సాయప్ప, బసంత్, లక్ష్మీ, సాయి తదితరులు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



పోచారం మున్సిపల్‌కు చెందిన ముస్లింలకు నిధులు కేటాయించినందుకు చైర్మన్ అధ్వర్యంలో మంత్రి మల్లారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యం.

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:

పోచారం మున్సిపల్ పరిధిలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను గురువారం మంత్రి మల్లారెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు చైర్మన్ బి. కొండల్ రెడ్డి తెలిపారు. పోచారం మున్సిపల్‌కు చెందిన ఎన్. వసంతకు 60 వేలు, ఫారిన్ సుల్తానాకు 60 వేలు, గోపాల కృష్ణకు 12 వేల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ పరిధిలోని నారపల్లిలో మైనారిటీలకు దర్గా, ఈద్గాల అభివృద్ధికి 12 లక్షల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల ముస్లింలు చైర్మన్ కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎ సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, మున్సిపల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు మోటుపల్లి శ్రీనివాస్, పాషా, నయీం, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పింఛన్ల పంపిణీ

కీసర, ఆగస్టు24, ప్రభాతవార్తః

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దివ్యాంగులకు ఫించన్లను పెంచడం జరిగిందని దమ్మాయిగూడ మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ నాగాయపల్లి సుధాకర్‌రెడ్డి అన్నారు.గురువారం మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్‌గృహకల్ప కాలనీలో దివ్యాంగులకు పెంచిన ఆసరా ఫించన్లు 3016 నుండి 4016 రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శ్రీనివాస్,2వ వార్డు మైనారిటీ అధ్యక్షులు ఎండి మొయినుద్దీన్,ఎస్సీ సెల్ సభ్యులు వెంకటేష్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తా

మంత్రి మల్లారెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి

కీసర, ఆగస్టు24, ప్రభాతవార్తః

అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.గురువారం బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థిగా మంత్రి మల్లారెడ్డిని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల నాయకులు మంత్రి నివాసానికి వెళ్లి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు.ఈ సందర్భంగా మ ంత్రి మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం ప్రజాప్రతినిధులు,పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వినింగణి బాలరాజు,కోల విజయ్,,చీర క్రిష్ణ,బండిరి మల్లేష్,బాల క్రిష్ణ,నత్తి భూపాల్,రామిడి బల్వంత్‌రెడ్డి,జహంగీర్,సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పట్నం మహేందర్‌రెడ్డిని గురువారం దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా, ఊరెళ్ల సర్పంచ్ జాంగిర్,పీర్జాగూడ సర్పంచ్ భీమయ్యలు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.(దేవెళ్ల – ప్రభాతవార్త)

లక్ష్మాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ సత్తయ్య గుండెపోటుతో మృతి

-సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపిన మంత్రి మల్లారెడ్డి

శామీర్‌పేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

లక్ష్మాపూర్ గ్రామ మాజీ సర్పంచు సింగం సత్తయ్య (లీడర్ సత్తయ్య) గుండెపోటుతో మృతిచెందటంతో రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి లక్ష్మాపూర్ గ్రామంను సందర్శించి పార్థివదేహంకు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రగాఢ సంతాపం తెలియజేశారు. మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామాభివృద్ధికి సర్పంచుగా సింగం సత్తయ్య గతంలో కృషి చేశారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో కూడ ఆయన పనిచేశారని ఆయన మృతి తీరనిలోటని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. ఆయన మరణవార్త విన్న పలువురు నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని ప్రగాఢ సంతాపను తెలియజేశారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

పెద్దేముల్, ఆగస్టు 24, ప్రభాతవార్త: ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా మద్నూర్ గ్రామానికి చెందిన రఘునాథ్ (59)అనే వ్యక్తి పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి గ్రామంలో కూలి పనులు చేసుకుంటు జీవనం సాగించెవారు. ఈ క్రమంలో ఎప్పటి మాదిరిగానే పనులకు వెళుతున్నానని సహచరుడు గంగారం చెప్పి వెళ్ళిపోయాడు. చాల సేపటి తరువాత ఎంతకి తిరిగి రాకపోవడంతో గంగారం అతనితో పాటు పనిచేసే రాములుతో కలిసి వెతకగా పారెస్టు వైపు గల ఫామ్ హౌస్‌లోని వేపచెట్టుకు నైలాన్ తాడుతో తనకు తాను ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నాడు. ఇట్టి విషయాన్ని గంగారం అనే వ్యక్తి ఫామ్ హౌస్ సూపర్‌వైజర్ కిరన్‌కు ఫోన్ ద్వారా తెలిపారు. సూపర్ వైజర్ కిరణ్ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

దారులు వేరైనా.... గమ్యం ఒక్కటే

- టికెట్టే లక్ష్యంగా... నలుగురి ప్రయాణం
- షాద్‌నగర్ బీజేపీలో ప్రస్తుత తీరు
- మరీ సామాన్య నాయకులు, కార్యకర్తల దారెటు..?
- బీజేపీ అధిష్టానం మొగ్గు చూపేది ఏవరికో...?
- జాబితను ప్రకటించిన బీఆర్ఎస్, కొలిక్కి వస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా...
- ప్రచారంలో పూర్తిగా వెనుకబడుతున్న బిజెపి
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు దీటుగా నిలబడగలదా...? రాజకీయా విశ్లేషకుల ప్రశ్న

బీజేపీ ఎమ్మెల్యే టికెట్ ఆశీస్తున్న నాయకులు

షాద్‌నగర్, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :

తెలంగాణ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో ఒక పక్క అధికార బీఆర్ఎస్ పార్టీ, మరో పక్క ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్లు ప్రతినిత్యం ప్రజల్లోకి దూసుకుపోతూ వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితిల్లో షాద్‌నగర్ బీజేపీ పార్టీలో ఎవరికీ ఎమ్మెల్యే టికెట్టు వస్తుందా అనే గందరగోళం నెలకొంది. దీంతో పార్టీ ఎటు తెల్చుకోలేకపోతుంది... ప్రధానంగా పార్టీలో ఎమ్మెల్యే టికెట్టు ఆశీస్తున్న వారిలో పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, మిథున్‌రెడ్డిలు ఉన్నారు. వీరంతా ఎవరికీ వారు తమ తమ దారిలో ఎమ్మెల్యే టికెట్‌పై ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు విశ్వనీయ సమాచారం.

దారులు వేరైనా... గమ్యం ఎమ్మెల్యే టికెట్టే...

నియోజకవర్గంలో గత కొంత కాలంగా బీజేపీ పార్టీ గ్రామీణ స్థాయి నుంచి పటిష్టంగా మారుతూ క్రమక్రమంగా పుంజుకుంటుంది. ఈ తరుణంలో రాబోయే ఎన్నికల్లో ఇక్కడ ఎలాగైనా బీజేపీ జెండా ఎగరావేయాలని ఆ పార్టీ అధిష్టానం కసరత్తులు చేస్తుంది. అయితే ప్రస్తుతం నియోజకవర్గంలో అందుకు అనుగుణంగా నలుగురు ప్రధాన నాయకులు ఎమ్మెల్యే టికెట్ ఆశీస్తున్నారు. దీంతో ఎవరికి వారు తమ తమ దారుల్లో ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఒక్కరు ప్రజా సేవను నమ్ముకుంటే మరొకరు పార్టీ పెద్దలను, గత చరిత్రను నమ్ముకున్నారు... ఇంకొక్కరు తమ సామాజిక వర్గాన్ని నమ్ముకుంటే వేరొకరు తండ్రి చరిష్మను నమ్ముకొని టికెట్టు కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాట్లు తెలుస్తుంది.

మరీ సామాన్య కార్యకర్తల దారేటు...?

పార్టీ గ్రామీణ స్థాయిలో పటిష్టమవుతున్న తరుణంలో టికెటే లక్ష్యంగా అగ్రనాయకులు ఎవరికి వారు విడివిడిగా కార్యక్రమాలు చేసుకుంటూ పోతే ఇక సామాన్య కార్యకర్తలు, నాయకుల దారి ఏటు అంటూ పలువురు రాజకీయా నిపుణులు ఆలోచిస్తున్నారు. ముఖ్యంగా పార్టీలో ఏ నాయకుడి వెంట ఉండాలి... ఏ నాయకుడితో కలిసి పనిచేయాలో ఒక కార్యకర్తకు సరియైన అవగాహన రాకపోతే పార్టీలో గందరగోళం నెలకొనే పరిస్థితి లేకపోలేదు. తమ నాయకులు ఒకరు ఒక కార్యక్రమాన్ని చేపడితే మరొకరు మరో కార్యక్రమాన్ని చేపడుతారు... ఇలా ఒకే సారి రెండు కార్యక్రమాలు వేర్వేరు చోట్లలో, మండలాల్లో చేపట్టినప్పుడు ఆ సామాన్య నాయకుడు, కార్యకర్త ఏ కార్యక్రమానికి వెళుతారు, ఎవరీ వెంట ఉంటాడు అంటూ కొందరు దోలాయమనంగా నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితిలో ఇకనైనా బీజేపీ అధిష్టానం నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా తమ అభ్యర్థిని ప్రకటిస్తే పార్టీ పటిష్టత పెరుగుతుందని విశ్లేషకులు వాపోతున్నారు.

మొదలైన ప్రతిపక్షాల దూకుడు...

నియోకవర్గంలో ప్రతిపక్షాలు దూకుడు పెంచాయి.... కొద్ది రోజుల క్రితమే అటూ బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను ప్రకటించి, ఇటూ కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అని చెప్పకనే చెపుతున్నట్లు సాంకేతాలు సహితం ఇవ్వడంతో నియోజకవర్గంలో ఈ రెండు పార్టీలు తమ స్పీడ్‌ను పెంచుతూ నిత్యం ప్రజల్లో తిరుగుతున్నారు. ప్రజల మధ్యకు వెళ్తు ఎన్నికలకు సర్వం సిద్ధం చేసుకుంటున్నారు. ఏ మాత్రం సందు దొరికిన ప్రజా కార్యక్రమాలతో దూసుకుపోతున్నారు. మరి ఇలాంటి సమయంలో నియోజకవర్గంలో బీజేపీ పార్టీ ఎటు తెల్చుకోలేని పరిస్థితిలో ఉండటంతో ప్రచారంలో సహితం వెనుక బడిపోతుందనేది వాస్తవం. ఇదేవిధంగా కొనసాగితే మాత్రం రాబోయే రోజుల్లో గ్రామీణ స్థాయిలో బీజేపీ పార్టీ మరింత బలహీనంగా మారడం తథ్యమంటున్నారు...

అధిష్టానం మొగ్గు చూపేది ఎవరికో...?

నియోజకవర్గంలో ప్రస్తుతం బీజేపీ పార్టీ ఎమ్మెల్యే టికెట్టు ఆశిస్తున్న ఈ నలుగురిపై అధిష్టానం ఎవరి వైపు మొగ్గుచూపుతుందోనని చర్చలు మొదలయ్యాయి. ప్రస్తుతం పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి విరివిగా సేవ కార్యక్రమాలు చేపట్టి నిత్యం ప్రజల మధ్య ఉంటునే అటూ పార్టీ పరంగా ఇటూ సేవ పరంగా తన ఉనికిని ఘనంగా చాటుకుంటున్నాడు. మరో సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యే టికెట్ సాధించి నియోజకవర్గంలో పోటీ చేశారు. అదేవిధంగా ఈ సారి కూడా పార్టీ అధిష్టానం తనకే పార్టీ టికెట్ కేటాయిస్తుందన్న నమ్మకంతో పార్టీ కార్యక్రమాల్లో, అధిష్టానం అప్పజెప్పిన కార్యక్రమంలో నిర్వరామంగా రాణిస్తున్నారు. మరో సీనియర్ నాయకుడు అందెబాబయ్య సహితం తన సామాజిక వర్గాన్ని నమ్ముకొని, ఈట రాజేందర్ ఆశీస్సులు తనకు పుష్కలంగా ఉన్నాయన్నా నమ్మకంతో ఎమ్మెల్యే టికెట్ తనకే వస్తుందన్న ఆశభావంతో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇక యువ నాయకుడు మిథున్‌రెడ్డి ఉమ్మడి మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యుడు ఎపీ జితేందర్‌రెడ్డి తనయుడిగా తన రాజకీయ రంగప్రవేశం చేసి తండ్రి అడుగుజాడల్లో నడుస్తు షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగడానికి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సారి ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి నలుగురు నాయకులు పోటీపడుతుండటంతో అధిష్టానం ఎవరివైపు మొగ్గు చూపుతుందోనని నాయకులు, కార్యకర్తలు వేచిస్తున్నారు.

ఆశావాహులు సహితం పెరుగుతున్నారు.

అధిష్టానం నిర్ణయం ఆలస్యమయ్యే కొద్ది పార్టీ టికెట్‌పై ఆశావాహుల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇతర పార్టీలో టికెట్లు రాని కొంత మంది నాయకులు, స్వచ్చంద సేవ కార్యక్రమాలు చేస్తున్న వారు సహితం ఈ బీజేపీ టికెట్‌పై కన్నేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే జరిగితే గత కొంత కాలంగా పార్టీ కోసమే పనిచేస్తున్న ఈ నాయకుల పరిస్థితి ఏమిటో అన్న సందేహాలు లేకపోలేదు. ఏదిఏమైనా ఎన్నికలు సమీపిస్తుండటంతో అందరిలో టెన్షన్.. టెన్షన్... పరిస్థితి నెలకొంది. మరి మూద్దాం బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ టికెట్ కేటాయిస్తుందో...

చేవెళ్ల గడ్డా... కాంగ్రెస్ అడ్డా

-చేవెళ్ల సెంటీ మెంట్‌ను ఆశీర్వదించండి
- తెలంగాణకు మొదటి ద్రోహీ సిఎం కెసిఆర్
-దళితులను మోసం చేసిన ప్రభుత్వంను గద్దేదించాలి
-దళిత భూములు ఇవ్వాల్సిన ప్రభుత్వం గుంజుకోవడం ఎంటీ
-చేవెళ్లలో నిర్వహించే ప్రజాగర్జనను విజయవంతం చేయాలి
-రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు

చేవెళ్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

చేవెళ్ల ఆగస్టు 24, ప్రభాతవార్త

చేవెళ్ల గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డ అని..కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల సెంటి మెంట్ కలిసి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి మరోసారి చేవెళ్ల సెంటి మెంట్‌నునిరుపించుకోవాలని తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించే ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్‌బహిరంగ సభ స్థలంను ఏమ్మేల్యే సితక్క,మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి,మాజీ ఏమ్మేల్యే రామోహన్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ళలో కాంగ్రేస్ పార్టీ విజయం సాధిస్తే రాష్ట్ర వ్యాప్తంగా విజయం సాధ్యపడుతుందన్నారు.తెలంగాణకు మొదటి ద్రోహి సిఎం కెసిఆర్ అన్నారు. దళితులను మోసం చేసిన ప్రభుత్వంను గద్దేదించాలన్నారు. దళితులకు మూడు ఎకరాలుభూమిని అందిస్తామని చేప్పిన ప్రభుత్వం దళితుల భూములు గుంచుకోవడం ఎంటన్నారు.గతంలో కాంగ్రేస్ ప్రభుత్వం దళితులకు భూములను అందజేస్తే తెలంగాణ ప్రభుత్వం గుంచుకోవడంపై సిగ్గుచేటన్నారు. చేవెళ్లలో నిర్వహించే ప్రజా గర్జనను చూసి కెసిఆర్‌కు వణుకు పుట్టాలన్నారు. కాంగ్రేస్ పార్టి దివంగత సిఎం వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి హయంలో పార్టీ కార్యక్రమమైన,ప్రభుత్వ కార్యక్రమమైన చేవెళ్ల నుండి ప్రారంభించారని,చేవెళ్ల నుండి ప్రారంబించిన పథకం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు చెరువయ్యిందన్నారు.దళితులకు, గిరిజనులకు సిఎం కెసిఆర్ ఇచ్చి హమిలు తుంగలో తోక్కడన్నారు.సిఎం కెసిఆర్ నగరం మట్టు ఉన్న భూములను దారదత్తం చేస్తూఅమ్ముకుంటున్నారన్నారు. అటవిభూముల్లో ఉన్న గిరిజనులపై దాడులు చేపించిన ఘనత తెలంగాణ ప్రభుత్వంకు దక్కిందన్నారు. తెలంగాణను కాంగ్రేస్‌పార్టీనే ఇచ్చిందని, సోనియా గాంధీ పెట్టిన బిక్షతోబతికిన కెసిఆర్ను అప్పుడేజైల్‌లో పెట్టించాల్సిందన్నారు.రంగారెడ్డి జిల్లాలోని విలువైనభూములను ఫార్మ కంపనీలకు దారాదత్తం చేశారన్నారు.కోకపేటలోని భూములను టిఆర్ఎస్ ప్రభుత్వంలో గత పెద్దలు కోనుగోలు చేసి తమ భూములకు విలువ లను పెంచుకున్నారన్నారు.బిసిలను బిఆర్ఎస్ పార్టీ మోసం చేస్తుందని, బిసిలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వకుండా ఓటు బ్యాంకుగా వాడుకుంటుందన్నారు. ఎస్సీవర్గీకణ కోసం దీల్లీలోమాట్లాడుతానని గత 9 సంవత్సరాల క్రితం చేప్పి ఇప్పటి వరకు ఎందుకు మాట్లాడలేదన్నారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన సిఎం కెసిఆర్‌కు తగిన గుణపాఠం చేప్పాలన్నారు.చేవెళ్ల ప్రాణ హిత కోసం దివంగత సిఎం వైఎస్ఆర్ భూమిపూజ చేస్తే దానిని కెసిఆర్ విస్మరించారన్నారు.చేవెళ్ల పరిసర ప్రాంతాలకు నీరులేక ఏడారిగా మార్చిన కెసిఆర్‌దేనన్నారు.ప్రభుత్వ భూములు అమ్మగా వచ్చిన 50 వేయిల కోట్లరూపాయలు ఎవరిజెబులోకి వెళ్లినవి చేప్పాలన్నారు.తెలంగాణను తాగుబోతులకు అడ్డుగా మార్చారని,ఓటు అనే ఆయుదంతో బిఆర్ఎస్‌కు గుణపాఠం చేప్పాలన్నారు.మద్యం ద్వారా అదాయం పెరిగింది తప్పా అభివృద్ధి పెరుగలేదు, జనాభా కూడ పెరుగలేదన్నారు.ఓవైసి,బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీకి అవకాశం కల్పించాలన్నారు. రాననున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీనిఅధికారంలోకి తీసుకురావాలన్నారు. అధికారంలోకి రాగానే పేదలకు ఐదు లక్షల ఇండ్లు నిర్మిస్తామన్నారు. 4వేల రూపాయల పెంచన్‌ను అందిస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ జెండాను రానున్న రోజుల్లో కనిపించకుండా చేయాలన్నారు.ఈ నెల 26న చేవెళ్లలో నిర్వహించే ప్రజా గర్జన సభకు పెద్ద ఎత్తున జనం తరలిరావాలని,సభను విజయవంతం చేయాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షుడు వెంకట్‌స్వామి, టిపిసిసి కార్యదర్శి మదుసూదన్‌రెడ్డి, అధికార ప్రతినిధి గౌరిశంకర్, నియోజకవర్గ నాయకులు సున్నపు వసంతం,షాబాద్ దర్శన్, బీంభరత్,సత్యనారాయణరెడ్డి,దేవర వెంకట్‌రెడ్డి, గోనే ప్రతాప్‌రెడ్డి, ఆగిరెడ్డి,పడాల ప్రభాకర్, మద్దెల శ్రీనివాస్, గుండాల రాములు, శ్రీనివాస్ గౌడ్,మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో లక్ష మెజారిటీ సాధిస్తా

బండారి లక్ష్మారెడ్డిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడూరు అంజనేయులుగౌడ్

కీసర, ఆగస్టు24, ప్రభాతవార్తః

రాబోయే ఎన్నికల్లో లక్ష మెజారిటీ సాధిస్తానని ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం నాగారం మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ సీనియర్ అభ్యర్థి గూడూరు అంజనేయులుగౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి లక్ష మోజారిటీతో గెలిపించాలని కోరారు.సీఎం కేసీఆర్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి నమ్మకం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొమొరెల్లి సుధాకర్‌రెడ్డి,జలీల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయం పట్ల విద్యార్థుల హర్షం

దేవరయాంజాల్‌లో విద్యార్థుల ర్యాలీ జాతీయ జెండాలతో హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు, పాల్గొన్న ఉపాధ్యాయులు, నాయకులు

శామీర్‌పేట, ఆగస్టు 24, ప్రభాతవార్త

చంద్రయాన్-3 విజయవంతం కావటం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలకు విద్యార్థులు అభినందనలు, హర్షం వ్యక్తం చేశారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో సెంట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలతో మెరా భారత్ మహాన్ అంటూ వివిధ వార్డులలో ర్యాలీ నిర్వహించారు. దేశ ప్రజల కలల్ని ఆశయాలను నిజం చేస్తూ దేశ ప్రతిష్టను చంద్రయాన్-3 విజయవంతం చేయటానికి కృషి చేసిన ఇస్రో శాస్త్రవేత్తలకు దన్యవాదాలు తెలియజేశారు. దీనిలో పాల్గొన్న కరస్పాండెంట్ నీరజ, ప్రిన్సిపల్ మైఖల్, మాజీ ఎంపిటిసి బి.జైపాల్‌రెడ్డిలు పేర్కొంటూ చంద్రయాన్-3 విజయవంతం జరగటం చారిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్‌గౌడ్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వి.మురళీగౌడ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు ధర్మారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలి

కారుణ్య నియామకాల పత్రం అందజేస్తున్న జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 24, ప్రభాతవార్త: ఉద్యోగ నిర్వహణలో తమ విధులను సక్రమంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కారుణ్య నియామకాల కింద జిల్లా వ్యాప్తంగా 11 మందికి నియామకపత్రాలను అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ అమోయ్‌కుమార్ మాట్లాడుతూ వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయాల్లో పనిచేస్తూ మరణించిన వారికి వారి వారసులకు విద్యార్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగంలో నియామకాలు ఉంటాయని తెలిపారు. కారుణ్య నియామకాల కింద జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో 28 మందికి నియామకపత్రాలు అందజేయగా గురువారం 11 మందికి కారుణ్య నియామకాల కింద నియామకపత్రాలను అందజేయడం జరిగిందన్నారు. నూతనంగా నియామకమైన ఉద్యోగులు తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. కారుణ్య నియామకం పొందిన ఉద్యోగులు తమ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి జిల్లాకు మంది పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరి ప్రియ, కలెక్టరేట్ ఏఓ రాంమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్ ఫామ్‌తో రైతులకు అధిక లాభాలు

-ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సునందరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సునంద రెడ్డి

షాబాద్ ఆగస్టు24,ప్రభాతవార్త :

ఆయిల్ ఫామ్ సాగు చేసి రైతులు అధిక లాభాలు పొందవచ్చునని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సునందరెడ్డి పేర్కొన్నారు.గురువారం మండలం పరిధిలోని సర్దార్ నగర్ గ్రామ సమీపంలో అమృత రాజు వ్యవసాయ క్షేత్రంలో ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న ఆయిల్ ఫామ

జయహో చంద్రాయన్-3

-చరిత్ర సృష్టించిన ఇస్రో శాస్త్రవేత్తలు

-ఇస్రోకి అభినందనలు తెలిపిన నేతలు

నందిగామ ఆగస్టు24,ప్రభాతవార్త :

భారత కీర్తి పతాకాన్ని చంద్రుని వరకు తీసికెళ్లిన ఇస్రో శాస్త్రవేత్తల మేధస్సుకు ప్రపంచం జేజేలు పలుకుతోందని పలువురు నాయకులు ఆనందం వ్యక్తం చేశారు.జాబిల్లిపై చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడం పట్ల గురువారం జడ్పివైస్ చైర్మన్ ఈట. గణేష్,జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జిల్లెల వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తాండ్రు గోపాల్ రెడ్డి,న్యాయవాది ఎం. విక్రం శర్మ,మాజీ సర్పంచ్ వంకాయల రాంరెడ్డిలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు ఇస్రో చైర్మన్,శాస్త్రవేత్తలు,ఇతర సాంకేతిక సిబ్బంది పనిచేసి కృషిని అభినందించారు. చంద్రయాన్-3 విజయవంతం కావడం ద్వారా భారత అంతరిక్ష పరిశోధన రంగం కీలక మైలురాయిని దాటిందని అంతరిక్ష శాస్త్ర సాంకేతికత లో దేశ పురగతికి ఉపయోగ పడుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా వారు భారత దేశ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హ్యాట్రిక్ ఖాయం

-రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్

నందిగామ ఆగస్టు24,ప్రభాతవార్త : షాద్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు బీఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ నాల్గోవసారి షాద్‌నగర్ అసెంబ్లి అభ్యర్థిగా ఖరారు.చేయడం సంతోషంగా ఉందని రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్ పేర్కొన్నారు.అభిప్రధాత అంజయ్య యాదవ్,ఎమ్మెల్యేగా మూడోసారి హ్యాట్రిక్ సాధించడం పక్కా జరుతుందని దీమా వ్యక్తం చేశారు.గత తొమ్మిదెండ్లలో షాద్ నగర్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసే ప్రజలు గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ధర్మగిరి దేవాలయంలో ఉచిత వైద్యం శిబిరం విజయవంతం

శంషాబాద్ ఆగస్టు24,ప్రభాతవార్త :

ధర్మగిరి ఆలయంలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.శంషాబాద్‌లోని ప్రభుత్వ యునాని ఆసుపత్రి ,ధర్మగిరి దేవాలయ ట్రస్టు బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది.గురువారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. దేవాలయ ట్రస్ట్ బోర్డు ఫౌండర్ చైర్మన్ ధరణి మాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో యునాని ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించే అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు.ఫస్ట్ బోర్డు డైరెక్టర్ బాపనాడు శివదత్త సాయి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి ఆగస్టు24,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన యార్వ గోవిందా రెడ్డి మరణించడంతో ఈ విషయం మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా ఇమ్రాన్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి,రాష్ట్ర రెడ్ క్రాస్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కాసు శ్రీనివాస్ రెడ్డి,మండల కో ఆప్షన్ ఎండి ఇమ్రాన్,సర్పంచ్ ఎల్లమ్మ, తిరుపతయ్య,ఉప సర్పంచ్ మణికంఠ,యాదయ్య,సిటీల యాదయ్య,వార్డు సభ్యులు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

మల్లమాంబ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

తలకొండపల్లి ఆగస్టు24,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల కేంద్రంలో శాలివాహన కుమ్మర సంఘం ఆధ్వర్యంలో కావయిత్రి మల్లమాంబ విగ్రహా ఏర్పాటుకు పలువురు నాయకులు భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుర్గాపురం నాగేష్,మండల ప్రధాన కార్యదర్శి దుర్గాపురం బాలకృష్ణ,కోశాధికారి కానుగుల బాలకృష్ణ,దుర్గాపురం తిరుపతి కుమార్ ,రాజు,మల్లేష్,అంజయ్య,శేఖర్ రమేష్, పెంటయ్య, లక్ష్మణ్,హనుమాన్,మధు,కుమ్మర సంఘం సభ్యులు,పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్

ఎంపిడిటకు వినతి పత్రాన్ని అందజేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు

ఇబ్రహీంపట్నం,ఆగస్టు 24, (ప్రభాతవార్త): తెలంగాణ విద్యాశాఖలో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జె.సంపత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువవారం ఇబ్రహీంపట్నం మండల సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులంత కలిసి ఎంపిడిఓ, ఎంఆర్ఓలకు వినతీ పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు చూస్తాం అనుకున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాలను అందకారంలోకి నెట్టారని ఆవేదని వ్యక్తం చేశారు.తమను రెగ్యులర్ చేసి,అప్పటివరకు వేతన టైం స్కేల్ అమలు చేసి,ఉద్యగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల్ రిసోర్స్ సెంటర్ స్టాఫ్ శేషు,అశోక్,బుచ్చప్ప,రాధాకృష్ణ,రవి,రఘు,అమీనా,రమేష్ తదితరులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మూడు సార్లు విజయం సాధించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నాలుగవ సారి పోటీ చేసేందుకు అవకాశం లభించినందుకు ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకరంగా కలిసి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల మహేష్ శుభాకాంక్షలు తెలియజేశారు

ఇబ్రహీంపట్నం కాంగ్రెస్‌లో నాలుగు స్తంభాలాట

- టికెట్టు ఎవరిని వరించేనో

- టికెట్టు కోసం కర్చీఫ్ వేస్తున్న ఆశావహులు

- నలుగురూ.. అభ్యర్థులమంటూ ప్రచారం

- గ్రూపులతో అయోమయంలో కార్యకర్తలు

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త:

మరి కోద్ది నెలల్లో తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కోసం నేతలు కుస్తీలు పడుతున్నారు.ఈ సారి టికెట్లు తనకే ఇవ్వాలంటూ ఆశావాహులు కర్చిప్‌లు వేస్తున్నారు.పలువురు నేతలు ఎవరికి వారే తమకే టికెట్టు అంటూ ప్రచారం చేసుకుంటున్నారు.అధికార బిఆర్ఎస్ ముందుగానే అభ్యర్థులను ప్రకటించడంతో ఆశావాహుల్లో కుదుపులు మొదలయ్యాయి. ఆశావాహులు ఒక్కొక్కరుగా గాంధీ భవన్ మెట్లెక్కుతున్నారు.రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్న నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో నాలుగు స్తంభాలాట సాగుతుంది.ఈ టికెట్టు కోసం నలుగురు నేతలు తీవ్ర పోటీ పడుతున్నారు.అందులో మాజి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి,టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి, టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి,సీనియర్ నాయకులు ఇసి శేఖర్ గౌడ్ (మామ)లు ఉన్నారు. ఇలా ఎవరికి వారే గ్రూపులుగా మారి ఒకరిపై ఒకరు ఆధిపత్యం సాధించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.టిపిసిసి కార్యదర్శి దండెం రాంరెడ్డి ఇబ్రహీంపట్నం అసెంబ్లీ టికెట్టు తనకే ఇవ్వాలంటూ గాంధీ భవన్‌కు కార్యకర్తలతో భారీ ర్యాలీగా వెళ్లి పిసిసికి దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే. దండెం రాంరెడ్డి నియోజకవర్గంలో పిసిసి అదేశాలు తూచా తప్పకుండా కార్యక్రమాలు అమలు చేస్తున్నారు.అదేవిదంగా పలు సేవా కార్యక్రమాలు,స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో మంచి మన్ననలు పొందుతున్నారు.ఇబ్రహీంపట్నం నుంచి అధిష్టానికి దండెం రాంరెడ్డిదే మొదటి దరఖాస్తు. భువనగిరి ఎంపి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండతో టిపిసిసి సభ్యులు మర్రి నిరంజన్‌రెడ్డి మాత్రం ఇబ్రహీంపట్నంపై గట్టి ఆశలే పెట్టుకున్నారు.ఆయన గతంలో అదిభట్ల సర్పంచ్‌గా,ఇబ్రహీంపట్నం ఎంపిపిగా,ప్రస్తుతం ఆదిభట్ల మున్సిపల్ కౌన్సిలర్‌గా ఆయన సతీమని ప్రస్తుతం మంచాల జడ్పిటిసిగా పని చేస్తున్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా స్టడి మెటేరియల్ అందిస్తూ..నియోజకవర్గంలో పలు సేవాకార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో మంచి గుర్తింపు సాధించారు.ఎంపి కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అండతో ఈ సారి తనకే టికెట్టు లభిస్తుందని గంపెడాశలు పెట్టుకున్నారు.ఒకవేల కాంగ్రెస్ అధిష్టానం టికెట్టు ఇవ్వకున్నా బరిలో నిలిచేది మాత్రం పక్కాఅని నియోజకవర్గంలో ప్రచారం సాగుతుంది. బిసి నినాదంతో మరో సీనియర్ నాయకులు ఇసి శేఖర్ గౌడ్ (మామ) బరిలో నిలి చేది పక్కాఅంటూ ప్రచారం చేసుకుంటున్నారు.గతంలో ఇబ్రహీంపట్నం నుండి వైయస్ఆర్‌సిపి నుండి పోటీ చేసి ఓటమి పాలయ్యాడు.అదిభట్ల సర్పంచ్‌గా చేసి ప్రజలకు సేవలందించారు.గత మూడు పర్యాయాలుగా ఓటిమి పాలైన మల్‌రెడ్డి రంగారెడ్డికి పిసిసి అధ్యక్షుడి అండ ఉంది.ఈ సారి కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నానని ప్రకటించుకుంటున్నాడు. 2009లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యాడు.2014లో ఈయనకు మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్టు రావడంతో తీగల కృష్ణారెడ్డిపై ఓటమి పాలయ్యడు.2018లో కాంగ్రెస్ మహకూటమి ఏర్పటు చేయడంతో ఒప్పందంలో భాగంగా ఇబ్రహీంపట్నం టికెట్టు టిడిపికి కేటాయించడంతో మల్‌రెడ్డి రంగారెడ్డి బిఎస్పి పార్టీ ఏనుగు గుర్తుపై పోటీ చేసి స్వల్ప ఓట్లతో మరోసారి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై ఓటమి చవిచూశాడు.కాగా ఈ సారి మాత్రం కాంగ్రెస్ నుండి పోటీ చేయనున్నట్లు ప్రకటించుకుంటున్నారు.దీంతో ఎవరికి వారు గ్రూపులు ఏర్పాటు చేసి కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారు.నాయకులు ఇలానే గ్రూపు రాజకీయాలు చేస్తే మరోసారి ఓటమి పాలవక తప్పదని రాజకీ విశ్లేషకులు అంటున్నారు.కార్యకర్తలు పార్టీ అధిష్టానం టికెట్టు ఎవరికి కేటాయిస్తే వారికి ప్రచారం చేయనున్నట్లు ప్రకటిస్తున్నారు.నలుగురిలో అధిష్టానం ఈ సారి టికెట్టు ఎవరికి కేటాయిస్తుందోనని కాంగ్రెస్ శ్రేణులు ఎదిరు చూస్తున్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సమన్యాయం సాధ్యం : రేవంత్‌రెడ్డి

పూడూరు, ఆగష్టు 24, ప్రభాతవార్త :

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే సమన్యాయం సాధ్యమౌతుందని టిపిసిసి అద్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.గురువారం పరిగి నియోజకవర్గం పూడూరు మండలం పరిదిలోని మన్నెగూడ జేకే ఫంక్షన్‌హాలులో చేవెళ్ల ప్రజాగర్జన సన్నాహక సమాశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా పాల్గొన్న రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గత సిఎం రాజశేఖర్‌రెడ్డి గోదావరి జలాలను రంగారెడ్డి జిల్లాకు సరఫరా చేసేవిదంగా చర్యలు తీసుకుంటే నేటి సిఎం కెసిఆర్ దానిని విస్మరించి తన సొంతజిల్లా మెదక్‌కే పరిమతం చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.ఈ ప్రాంతానికి ముఖ్యమంత్రి కాదా? ఈ ప్రాంత ప్రజలు ఓట్లేస్తే గెలువలేదా ? కేవలం సిరిసిల్ల,గజ్వేల్‌కే సిఎం మా ?అని ప్రశ్నించారు.ఈ నెల 26న చేవెళ్లలో జరిగే ప్రజాగర్జన సభలో మాజీమంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన ఎస్సి,ఎస్‌టి డిక్లరేషన్‌ను ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే అద్వర్యంలో ప్రకటిస్తామని ఇట్టి సభకు పరిగి నియోజకవర్గం నుండి 10వేల మంది హాజరై జయప్రదం చేయాలని కోరారు.డిసిసి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలవల్ల అభివృద్ధి ఆమడదూరానికి చేరిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో

సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి,టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి తదితరులు

దళిత గిరిజన మహాసభ ఇంచార్జి విజయరామారావు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,పూడూరు మండల పిఏసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ఎన్కెపల్లి ఎంపిటిసి సురేందర్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శలు శ్రీనివాస్‌రెడ్డి,శ్రీనివాస్,పెంటయ్య,మండల పార్టీ సీనియర్ నాయకులు పి రఘునాథ్‌రెడ్డి,శకేల్,పూడూరు,పరిగి,దోమ,కుల్కచెర్ల,గండీడ్ మండలాల నాయకులు ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలో ముదిరాజులకు 20సీట్లు కేటాయించాలి

శంషాబాద్ ఆగస్టు24,ప్రభాతవార్త :

ఇటీవల బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన శాసన సభ అభ్యర్థుల జాబితాలో ముదిరాజులకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం పట్ల ఆ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ముదిరాజులను కేవలం పార్టీ జెండాలు మోహించుకోవడంతోనే సరిపెడుతున్నారని రాజకీయంగా ముదిరాజులను అణగదొక్కటే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. మండల అధ్యక్షుడు మెరుగు సురేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన

-శంషాబాద్ నిరసన ప్రదర్శన నిర్వహించిన ముదిరాజులు

కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వైఎస్ ముదిరాజ్ మాట్లాడుతూ...మొన్న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన శాసనసభ అభ్యర్థుల జాబితాలో ఒక్క ముదిరాజ్‌కు కూడా స్థానం కల్పించకపోవడం ఏమిటని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 50లక్షలకుపైగా జనాభ ఉన్నటువంటి ముదిరాజులకు,ఒక సీటు కూడా ఇవ్వకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ సామాజిక వర్గాన్ని తీరని అన్యాయం చేసిందని ముదిరాజులను రాజకీయంగా అనుగదొక్కే విధంగా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.ముదిరాజులు రాజకీయ ప్రాతినిధ్యం కోసం ఉద్యమించాల్సిన సమయం వచినచందని రాజకీయాలకు అతీతంగా అందరూ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.శాసనసభలో తక్షణమే ముదిరాజులకు 20 సీట్లు కేటాయించాలని లేనిపక్షనా పెదనద ఎత్తున ఉద్యమాలు రాష్ట్ర వ్యాప్తంగా చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బైరమోని మల్లేష్ ముదిరాజ్,బొబ్బిలి కిష్టయ్య,మహేందర్ ,ఆనంద్, గోవర్ధన్, రవీందర్,చేగురి నర్సింహా,శేఖర్,మల్లేష్,కోడి సిద్దాలు,రాము,రఘు,భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితేనే ఫలితం ఉంటుంది

- బిజెపి మంగళూరు సౌత్ ఎమ్మెల్యే వేదవ్యాస్ కామత్

కార్యక్రమంలో మాట్లాడుతున్న బీజేపీ మంగళూరు సౌత్ ఎమ్మెల్యే వేదవ్యాస్ కామత్.

కొందుర్గు, ఆగస్టు 24, (ప్రభాతవార్త) :

గెలిపే లక్ష్యంగా కష్టపడి పనిచేస్తేనే వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపొందడం ఖాయమని కర్నాటక రాష్ట్రంలోని మంగళూరు సౌత్ బీజేపీ ఎమ్మెల్యే వేదవ్యాస్ కామత్ అన్నారు. గురువారం స్థానిక వైసీఆర్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు కొమరబండ శ్రీశైలం ఆధ్వర్యంలో అసెంబ్లీ ప్రవాస్ యోజనలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అవినీతి పాలన, ప్రభుత్వ వైఫల్యాలను ప్రతి ఒక్కరికి వివరించి చైతన్య పర్చాలన్నారు. కేసీఆర్ రెండు స్థానాల్లో పోటీ చేయటమే ఓటమికి సాంకేతం అన్నారు. యావత్ ప్రపంచం ప్రధాని నరేంద్రమోడీ పరిపాలనను అభినందిస్తున్నాయని కొనియాడారు. ఎన్‌డీఏ పాలనలో దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి కార్యకర్త బీజేపీ విజయం కోసం ఆహర్నిశలు కష్టపడి ప్రధాని మోడీకి అండగా నిలువాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు విష్ణువర్ధన్‌రెడినడ, కమ్మరి భూపాలచారి, పట్లోళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ విజయ్‌కుమార్, లక్ష్మయ్యగౌడ్,చిట్టెం లక్ష్మీకాంత్‌రెడినడ, పటేల్ ప్రభులింగం, బోయ శంకర్, ఇసారి సత్యనారాయణ, బోయ ఆశోక్, దేపల్లి ఆశోక్‌గౌడ్, ఇసారి లింగం, తదితరులు పాల్గొన్నారు. అనంతరం బైరంపల్లి టేకులపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీజేపీ పార్టీలో చేరారు.

వీర జవాన్ మృతి దేశానికి తీరని లోటు

వీరజవాన్ కుటుంబానికి చెక్కును అందజేస్తున్న బీజేపీ నాయకులు

కొందుర్గు, ఆగస్టు 24, (ప్రభాతవార్త) : వీర జవాన్ నీరటి చంద్రశేఖర్ వీర మరణం దేశానికి అతని కుటుంబానికి తీరని లోటని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి అన్నారు. గురవారం ఆయన పార్టీ మండల నాయకులతో కలిసి తిర్మన్ దేవుని పల్లిలోని చంద్రశేఖర్ ఇంటికి వెళ్లి అతని కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అనంతరం పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి పంపించిన లక్ష రూపాయల చెక్కును చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు భూపాలచారి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొమరబండ శ్రీశైలం, లక్ష్మీకాంత్‌రెడినడ, లక్ష్మయ్యగౌడ్, బోయ శంకర్, బోయ ఆశోక్, గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పక్షపాతం లేకుండా సంక్షేమ పథకాలు అందరికీ అందజేయాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అంజదేయాలని బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్

యాచారం, ఆగస్టు 24 ప్రభాతవార్త

పక్షపాతం లేకుండా అర్హులైన పేద ప్రజలందరికీ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అంజదేయాలని బిజెపి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్యయాదవ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితబంధు, బిసి బంధు లాంటి పథకాలు పక్షపాతం లేకుండా గ్రామసభలు పెట్టి గ్రామాల్లో నిజమైన అర్హులైన వారిని గుర్తించి వారికి ఇస్తే బాగుంటుందన్నారు. ఇందుకు పూర్తి భిన్నంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని పథకాలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తుందని, మీలాగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనుకుంటే ఈ రోజు తెలంగాణలో ఏ ఒక్క గ్రామం కూడా అభివృద్ధి చెందేది కాదన్నారు. గ్రామాల్లో జరిగే అన్ని అభివృద్ధి కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వ నిధుల ద్వారానే జరుగుతున్నాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలానే చేస్తే రానున్న ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జంగయ్యగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముంత జంగయ్య, నందివనపర్తి మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్‌కుమార్, లిక్కి వెంకటరెడ్డి, బిజెపైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతికుమార్, ఉపాధ్యక్షులు పత్తి రాజు, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, కార్యదర్శి గొరిగె హరికృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భార్యను దారుణంగా హత్య చేసిన భర్త

తలకొండపల్లి ఆగస్టు24,ప్రభాతవార్త : మద్యం మత్తులో భార్యపై భర్త అనుమానం పెంచుకొని పదునైన ఆయుధంతో దారుణంగా పొడిచి హత్య చేసిన సంఘటన తలకొండపల్లి మండలంలోని సంగాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం...రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామపంచాయతీ సంగాయిపల్లి గ్రామానికి చెందిన అంతారం కమలమ్మ (42) ఆమె భర్త జంగయ్య దారుణంగా హత్య చేశాడు.తరచూ మద్యం తాగుతూ భార్యపై అనుమానంతో గొడవ పడేవాడు.బుధవారం సాయంత్రం పని ముగించుకుని వచ్చిన తర్వాత తాగిన మైకంలో పదునైన ఆయుధంతో విచక్షణ రహితంగా కొట్టి దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.సంఘటన స్థలాన్ని ఆమనగల్ సిఐ వెంకటేశ్వర్లు ,ఎస్ఐ వెంకటేష్‌లు పరిశీలించారు.హత్య విషయంతో గ్రామంలో భయాందోళనలతో పాటు విషాదఛాయలు అలుముకున్నాయి.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వెంకటేష్ పేర్కొన్నారు.

గౌడ సంఘం పూర్తిస్థాయి మండల కమిటీ ఎన్నిక

కందుకూరు మండల గౌడ సంఘం ప్రత్యేక సమావేశం

కందుకూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త:

కందుకూరు మండల గౌడసంఘం పూర్తిస్తాయి కమిటీని ప్రకటించారు. గురువారం మండల కేంద్రంలోని సీతారామశాస్త్రి కళ్యాణ మండపంలో మండల గౌడసంఘం నూతన కమిటీ అధ్యక్షులు అనెగోని పాండుగౌడ్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని సమస్త గ్రామాలనుండి గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభ్యుల సూచనమేరకు పూర్తిస్తాయి కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులు పాండుగౌడ్ తెలిపారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా పల్స మహేష్ గౌడ్, కొత్త నర్సింహ్మగౌడ్, ఎనగండ్ల ఆంజనేయులుగౌడ్, పల్లె క్రిష్ణగౌడ్, మక్తాల వెంకటయ్యగౌడ్, మాదారం రమేష్‌గౌడ్,లు ఎన్నికకాగా, కమిటి ఉపాధ్యక్షులుగా తోకల రాజుగౌడ్, బుడ్డోల్ల సుధాకర్‌గౌడ్, రాగుల పాండు గౌడ్, కొత్తశేఖర్‌గౌడ్, అనెగోని అంజయ్యగౌడ్,అనెగోని క్రిష్ణాగౌడ్, చుక్క బాల క్రిష్ణాగౌడ్, బుడ్డోల్ల దశరథగౌడ్, పల్సయాదగిరిగౌడ్, సురేష్‌గౌడ్, ధనుంజయగౌడ్,యుగేందర్‌గౌడ్‌లు ఎన్నిక కాగా కోషాధికారిగా ఇంద్రకంటి రవీందర్ గౌడ్, సొడపుశేఖర్‌గౌడ్‌లు ఎన్నికైనారు. కార్యదర్శులుగా యాదగిరిగౌడ్, సురేష్‌గౌడ్, శంకర్‌గౌడ్, లు ఎన్నికైనారు, కమిటీ సభ్యులుగా శ్రీరాములు గౌడ్, బాలరాజుగౌడ్, ఉడుతల రాజుగౌడ్, పల్సయాదయ్యగౌడ్, లు ఎన్నికైనారు. కమిటీ సలహదారులుగా అనెగోని రమేష్‌గౌడ్, పల్స కృష్ణాగౌడ్ ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి అధ్యక్షులు పాండుగౌడ్ మాట్లాడుతు మండలంలోని గౌడ సంఘం సభ్యులందరు నమ్మకంతో తనకు అప్పగించిన బాధ్యతను సమర్థ వంతంగా సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్వహించడం జరుగుతుందన్నారు. గౌడ కులస్తుల సంక్షేమమే ధ్యేయంగావారి అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. గ్రామాల వారిగా గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకుని గ్రామ కమిటీలు మండల కమిటీ సమన్వయంతో పనిచేస్తు ప్రభుత్వాలు గౌడ సంఘాల ప్రయోజనాలకోసం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను సభ్యులకు అందేల

ఎమ్మెల్యే మహేష్ రెడ్డి సమక్షంలో
బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

చౌడపూర్ ఆగస్టు24,ప్రభాతవార్త :

మండల పరిధిలోని చౌడపూర్,మందిపాల్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్,బిజెపి పార్టీలకు చెందిన యువకులు,నాయకులు బీఆర్ ఎస్ ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గురువారం బిఆర్ఎస్ యువ నాయకుడు మఠం రాజశేఖర్ ఆధ్వర్యంలో పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.మఠం రాజశేఖర్ మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండల పరిధిలోని వివిధ పార్టీ నాయకులు ,బిఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతారని వచ్చే ఎన్నికల్లో పరిగి నియోజకవర్గం లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్ రెడ్డిని మళ్లీ గెలిపించు కుంటామని తెలిపారు.మందిపాల్ గ్రామ ఉప సర్పంచ్ సునీత బాలరాజ్, గౌరిశంకర్, మహేష్, నరేష్, తిరుపతి, దశరథం, వెంకటేష్ ,శ్రీశైలం, యాదగిరి, రాజు, రాజశేఖర్, రమేష్, శ్రీకాంత్, భీమయ్య, చెన్నయ్యలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

చేవెళ్ల ఆరోగ్య రథంను ప్రారంభించిన ఎమ్మెల్యే

-ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

-ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

ధారూర్ ఆగస్టు24,ప్రభాతవార్త : మండల పరిధిలోని కుక్కింద గ్రామంలో చేవెళ్ల ఎంపి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి ప్రజల కోసం అందుబాటులోకి తీసుకొచ్చిన చేవెళ్ల ఆరోగ్య రథంను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మండలం నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరోగ్య రథంలో ప్రతి ఒక్కరూ ఉచితంగా అన్ని రకాల పరీక్షలు వైద్యులు నిర్వహిస్తారని ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఎంపి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, మండల సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,సర్పంచ్ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,పార్టీ ప్రధాన కార్యదర్శి రాజు గుప్తా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు,చంద్రమౌళి,రహమతుల్లా ఖాన్,లచ్చయ్య, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను మొదలు పెట్టాలి

-విద్యాశాఖ మంత్రి సబితారెడ్డికి వినతి

విద్యాశాఖ మంత్రి సబితారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కాటెపల్లి జనార్దన్ రెడ్డి

చేవెళ్ల ఆగస్టు 24, ప్రభాతవార్త

ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియను వెంటనే మొదలు పెట్టాలని మాజీ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కాటెపల్లి జనార్దన్ రెడ్డి గురువారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డికి వినతి పత్రం సమర్పించారు.కోర్టు ఉత్తర్వులు రాగానే బదిలీలు, పదోన్నతులను కల్పించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల కాలా నిర్ణయ పట్టికను మార్చాలని కోరారు.విద్యార్థులకు అల్పాహారం లో రాగి జావా అందజేస్తున్నందుకు మంత్రి సబితారెడ్డికి దన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర అద్య క్షుడు చెన్నయ్య, పత్రిక సంపాదకులు పున్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రంగాజిల్లా అధ్యక్షుడు కేశవులు, ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డిలు పాల్గొన్నారు.

ఏఐఎంఐఎం పట్టణ అధ్యక్షుడిగా మహ్మద్ ఉస్మాన్

అసదుద్దీన్ ఓవైసీ నుంచి నియామక పత్రం అందుకుంటున్న ఏఐ ఎంఐఎం పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్

వికారాబాద్,ఆగష్టు 24, ప్రభాతవార్త:

ఏఐ ఎంఐఎం పట్టణ అధ్యక్షుడిగా మహ్మద్ ఉస్మాన్ ను నియమిస్తూ ఆ పార్టీ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ గురువారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహ్మద్ ఉస్మాన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి కట్టబెట్టినందుకు పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అలీమోద్దీన్, జాయింట్ సెక్రటరీ సయ్యద్ అలీమ్, జాయింట్ సెక్రటరీలు మహ్మద్ అలీ, మిర్జా ఫిరోజ్ బేగ్, కోషాదికారి మహ్మద్ షరీఫ్, సభ్యులు ఇబ్రహీం, జలీల్, ఎస్.కె.మజర్, నసీర్, షేర్‌ఖాన్, బురాన్, జహంగీర్, హనీఫ్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్-3 విజయోత్సవ ర్యాలీ

బొంరాస్‌పేట్,ఆగస్టు24,ప్రభాతవార్త : భారతదేశవ్యాప్తంగా ఏంతో ఉత్కంఠగా ఎదురుచూసిన చంద్రయాన్-3 విజయవంతం అయిన సందర్భంగా తుంకిమెట్ల శ్రీవిద్యాజ్యోతి కాన్‌సెప్ట స్కూల్ అధ్యర్యంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు జాతీయజెండా ప్రదర్శన నిర్వహించారు.చంద్రయాన్-3 విజయవంతం కావడం ఇది చారిత్రాత్మకక్షణం భారతదేశ కీర్తిప్రతిష్ఠలు ప్రపంచవ్యాప్తమైందని అతిపెద్దవిజయం అన్నారు.చంద్రయాన్ విజయవంతం చేసిన శాస్త్రవేత్తలు,ఇంజనీర్లు,ఉద్యోగులతోపాటు దేశప్రజలకు వారు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కారస్పాండెంట్ శేఖర్‌చారి,ప్రిన్సిపల్ కుర్మయ్య,లలిత, నాగరాణి ,మాధవి,అలీవేలు,అర్చన తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

తాండూరులో మంత్రి, ఎమ్మెల్యే ఇద్దరు తోడు దొంగలే !

-కాంగ్రెస్ కండువా భయంతోనే మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి

-తాండూరు గడ్డ కాంగ్రెస్ అడ్డా

-ఏమి ఇచ్చిన కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది

-ఎవరు కూడా అధైర్య పడవద్దు అండగా నేనుంటా

-సిఎం కేసిఆర్ అరాచక పాలనను అంతమొందించాలి

-పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:

సిఎం కేసిఆర్ ఆరాచక పాలనను అంతమొందించడానికి ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు ఏ.రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పెద్దేముల్ మండలం కందనెల్లి జీపిఆర్ గార్డెన్‌లో నిర్వహించిన తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యాకర్తల సమావేశానికి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ మొదటి నుంచి తాండూరు గడ్డా కాంగ్రెస్ అడ్డా అని అన్నారు. అడుగడుగున స్వాగతం పలుకుతున్న కార్యకర్తలను చూస్తే తాండూరులో మళ్ళి కాంగ్రెస్ గెలవడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు,పట్టణాలు అభివృద్ధి చెందాయని, మళ్ళి ఇందిరమ్మ రాజ్యం రావాలని, పేదోడి ముఖంలో చిరునవ్వు వికసించాలని అన్నారు. కాంగ్రెస్ కార్యాకర్తలు ఎవరు కూడా అధైర్య పడొద్దు అండగా నేనుంటానని భరోసా కల్పించారు. సిఎం కేసిఆర్ అవినీతి పాలనను కొనసాగిస్తు వేల కోట్ల ధనాన్ని దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ప్రగతి భవన్ కోసం, సచివాలయం కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్న సిఎం కేసిఆర్ పేదొడికి ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత నీళ్ళు, నిధులు, నియామకాలు ఇస్తానని చెప్పిన కేసిఆర్ దోచుకు తింటున్నాడే తప్పా వాటన్నింటిని తుంగలో తొక్కారని అన్నారు. నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన కేసిఆర్ ప్రజలను మోసం చేస్తు ఆరాచక పాలనను

మాట్లాడుతున్న పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. కొత్త కొత్త పథకాల పేరిట ప్రజలను మోసం చేయడానికి సిఎం కేసిఆర్ మళ్ళి కుట్ర పన్నుతున్నారని, ఆ కుట్రలను తిప్పి కొట్టడానికి కార్యకర్తలు సన్నద్దంగా ఉండాలని అన్నారు. నిన్న మొన్నటి వరకు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి, ఎంఎల్సి మహేందర్‌రెడ్డి ఒకరికొకరు జుట్టు పీక్కొని మంత్రి పదవి కోసం నేడు వాళ్ళిద్దరు ఒకటై నమ్ముకున్న కార్యకర్తలను మోసం చేసారని ఆరోపించారు. కాంగ్రెస్ కండువా కప్పుకుంటారనే భయంతోనే మహేందర్‌రెడ్డికి మంత్రి పదవి లభించిందని గుర్తుచేశారు. వారిద్దరి వర్గపోరు మధ్య తాండూరు అభివృద్ధి మరుగున పడటమే కాకుండా ప్రజలను ఆగం చేసారని ఆందోళన వ్యక్తంచేశారు. తాండూరు ప్రాంత అభివృద్ధిని మరిచి వారిద్దరు కోట్ల రూపాయిలు దండుకుంటున్నారని విమర్శించారు. మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి ఇద్దరు తోడుదొంగలేనని ఆరోపించారు. బిఆర్ఎస్‌ను, బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి తాండూరు గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేయాలని అన్నారు. ఈ నెల 26న చెవెళ్ళలో నిర్వహించే ప్రజా గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ యం.రమేష్ మహారాజ్,పీసిసి డెలిగెట్, జడ్‌పిటిసి దారాసింగ్, సీనియర్ నాయకులు ఉత్తంచంద్, జనార్దన్‌రెడ్డి, యం,రాకేష్, పి,బస్వరాజ్, సి,మల్లికార్జున్,పెద్దేముల్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్, లొంక నర్సిములు, రాము నాయక్, డివై నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

వెల్‌కమ్ టు బిజెపి

-ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తాం

-సుస్థిర పాలన అందించడం బిజేపికే సాధ్యం

-బళ్కారి ఎంఎల్‌సి సతీష్ యేచిరెడ్డి

మాట్లాడుతున్న ఎంఎల్‌సి సతీష్ యేచిరెడ్డి

పెద్దేముల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:

సిఎం కేసిఆర్ సాగిస్తున్న ఆరాచక పాలనను అంతమొందించడానికి ప్రతిఒక్కరు సిద్దం కావాలని కర్ణాటక రాష్ట్రం బళ్కారి ఎంఎల్‌సి సతీష్ యేచిరెడ్డి పిలుపునిచ్చారు. విస్తార్ యోజనలో భాగంగా మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు సందీప్‌కుమార్ అధ్యర్యంలో గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి సతీష్ యేచిరెడ్డి, బిజేపి జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పరి రమేష్, మాజీ డిసిసిబి చైర్మెన్ పి.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నిన్న మొన్నటి వరకు తాండూరు బిఆర్ఎస్‌లో వర్గపోరుతో నిత్యం ఒకరి పై ఒకరు విమర్శలు చేసుకునేవారు ఇప్పుడు వారిద్దరు ఒకటి కావడంతో వారి కార్యవర్గం దిక్కుతోచని స్థితిలో ఉందని, అటువంటి వారిని బిజేపిలోకి స్వాగతిస్తున్నామని, పార్టీలో వచ్చిన వారందరికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది కొత్త కొత్త పథకాల పేరిట సిఎం కేసిఆర్ ప్రజలను మోసం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. గ్రామాలలో కల్పిస్తున్న వీదిలైట్లు, మరుగుదొడ్లు, పల్లె ప్రకృతివనం తదితర పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినవేనని గుర్తుచేశారు. బిఆర్ఎస్ తొమ్మిదేళ్ళ పాలనలో డబుల్ బెడ్ రూంఇండ్లు ఎవరికి ఇచ్చారో ఎన్ని ఇచ్చారో చూపించాలని సవాల్ విసిరారు. పథకాల పేరిట కర్ణాటకలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ వాటిని అమలు పరచడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. ప్రస్తుతం తెలంగాణలో కూడా అవే పథకాల పేరిట డ్రామాలు ఆడటానికి నాయకులు వస్తున్నారని వాటిని చూసి మోసపోవద్దని అన్నారు. ప్రజాసంక్షేమం, అభివృద్ధి బిజేపితోనే సాధ్యమని అన్నారు. తాండూరులో బిజేపి జెండా ఎగురవేయడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. కేసిఆర్ నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లి కన్వీనర్ రజనీకాంత్, సీనియర్ నాయకులు పూజారి పాండు, బంటారం భద్రేశ్వర్, సంగమేశ్వర్, ప్రదీప్,రాము, రవి,విక్రమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

యాచారం,ఆగస్టు 24ఆగస్టు,ప్రభాతవార్త :

అభివృద్దే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి పార్టి పనిచేస్తుందని ఇబ్రహింపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు.గురువారం యాచారం మండల పరిధిలోని గున్‌గల్ ,చౌదర్‌పల్లి,కోత్తపల్లి,చింతపట్ల గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు.ఎమ్మేల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,ఎంపిపి కోప్పు సుకన్యభాష,జడ్పిటిసి చిన్నోల్ల జంగమ్మ యాదయ్య,గున్‌గల్ సర్పంచ్ కాశమల్ల ఇంద్రశ్రీనివాస్,చౌదర్‌పల్లి సర్పంచ్ నాయిని నర్సింహ్మారెడ్డి,కోత్తపల్లి సర్పంచ్ ఎండి అభిబుద్దిన్, చింతపట్ల సర్పంచ్ లిక్కి సరితపాండు రంగారెడ్డి వివిధ శాఖల అధికారులతో కలిసి అయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు వార్డు సభ్యులు గ్రామాలలో పాదయాత్రగా నడిచి కార్యక్రమాలలో పాల్గొన్నారు. గున్‌గల్ గ్రామంలో 12లక్షల60వేలు సమ్మశాణవాటిక సముదాయ ప్రారంభోత్సవం,4లక్షల కూరగాయల మార్కెట్‌కు భూమిపూజ,20 లక్షల సిసిరోడ్లు నిర్మాణం ప్రారంభం,19లక్షల గంధ్రాలయం ప్రారంభోత్సవం, 20లక్షల ప్రధాన రోడ్డు అండర్‌డ్రైనేజి పనులకు ప్రారంభోత్సవం,చౌదర్‌పల్లి గ్రామంలో 12 లక్షల 60వేల స్మశానవాటిక సముదాయ ప్రారంభోత్సవం, 20లక్షలతో రెండు కమ్యునిటి హాల్‌లు 10లక్షల చోప్పున నిర్మించిన వాటిని ప్రారంభిచారు.15లక్షల సిసిరోడ్డును శంకుస్థాపన చేశారు.కోత్తపల్లి గ్రామంలో 4కోట్ల నిధులతో కోత్తపల్లి నుండి కిషన్‌పల్లి వరకు బీటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు.91లక్షలతో కోత్తపల్లి నుండి తక్కలపల్లివరకు బీటి రోడ్డు మరమత్తుకు ప్రారంభించారు.వేరు వేరు చోట్ల 26లక్షలతో సీసీరోడ్డుకు ప్రారంభించారు. మైనార్టి స్మశానవాటిక ప్రహారిగోడ , 6లక్షల వృద్దాశ్రమం ప్రారంభించారు. చింతపట్ల గ్రామంలో 15లక్షల సీసీరోడ్డును

కోత్తపల్లి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే,ఎంపిపి,జడ్పిటిసి,సర్పంచ్ అబిబుద్దిన్

ప్రాభించారు.10 లక్షల అండర్‌డ్రైనేజికి శంకుస్థాపన,రెండు 10లక్షల చోప్పున కమ్యునిటి హాల్ నిర్మాణానికి ప్రారభత్సవం చేశారు.ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఉదయం నుండి సాయంత్రం వరకు పాదయాత్రగ బయలుదేరి అభివృద్ది కార్యక్రమా లలో పాల్గొన్నారు.గ్రామాలలో పండుగ వాతవరణం నేలకోంది.ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయలక్ష్మి,పంచాయతి డిఇ శ్రీనివాస్‌రెడ్డి ఎఇ ఉస్మాన్ పటాన్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి,సర్పంచ్ అరుణమ్మ పండురంగారెడ్డి,కంబాలపల్లి సంతోష,చింతపట్ల ఎంపిటిసి తాండ్ర లక్ష్మమ్మ, మార్కెట్‌కమిటి డైరెక్టర్‌లు తలారి మల్లేష్,శంకర్‌నాయక్,పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజెందర్‌రెడ్డి,వైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య,డైరెక్టర్లు స్వరూప,శేశకళ, పాశ్చభాష,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్‌గౌడ్,కాజుమహ్మద్, నాయకులు డాక్టర్ చిక్కుడుగుండాలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఎంపిహెచ్‌ప(ఎఫ్)లను రెగ్యులరైజ్ చేయాలి

-కొత్తగా భర్తీ చేయడానికి వేస్తున్న నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

-పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేసిన ఎఎన్ఎంలు

పీసీసీ చీఫ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎఎన్ఎంలు

పెద్దేముల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:

కాంట్రాక్ట్ ఎంపిహెచ్ఎ(ఎఫ్)లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షురాలు వెంకటమ్మ, ఉపాధ్యాక్షులు శ్రీదేవి, కోశాధికారి బారతి, కమిటి సభ్యులు రోజా,ప్రధాన కార్యదర్శి మల్లమ్మ, సహయ కార్యదర్శులు పుష్ప, కమిటి సభ్యులు మాధవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తాండూరు నియోజకవర్గం ఎఎన్ఎంలు గురువారం పెద్దేముల్ మండలంలోని కందనెల్లి జీపిఆర్ గార్డెన్‌లో పీసీసీ అధ్యక్షుడు ఏ.రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోటిపికేషన్ 2, 2023 రద్దు చేసి కాంట్రాక్ట్ పద్దతిలో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని అన్నారు.11వ పిఆర్‌సి ప్రకారం కనీస వేతనం బేసిక్ రూ.31 వేలతో పాటు డిఏ, హెచ్‌ఆర్ఏ,ఇతర అలవెన్స్‌లు ఇవ్వాలని అన్నారు. 180 రోజుల వేతనంతో కూడిన మెటర్నిటి లీవులు, మెడికల్ లీవులు ఇవ్వాలని అన్నారు. బదిలీలకు అవకాశం కల్పిస్తు, నైట్ డ్యూటిలు, ఓ పి డ్యూటిలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తు, విధి నిర్వహణలో చనిపోయిన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లించాలని అన్నారు. ఫీల్డ్ డ్యూటి చేస్తున్నందున ఎప్‌టిఏ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎఎన్ఎంలు సుజాత, రేణుక, శారద, వైదేవి, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చేవేళ్ల ప్రజాగర్జన సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్

.నామినేషన్ పత్రాలను అందిస్తున్న నాయకులు.

బొంరాస్‌పేట్,ఆగస్టు24,ంప్రభాతవార్త : ఈ నెల 26వ తేదిన ఎఐసీసీ అధ్యక్షులు మల్లీ ఖార్జున్‌ఖార్గే,టీపిసీసీ అధ్యక్షులు ఎంపి రేవంత్‌రెడ్డి అధ్వర్యంలో చేవేళ్లలో నిర్వహించే ప్రజాగర్జన సభకు బొంరాస్‌పేట్ మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల అధ్యక్షులు నర్సిములు గౌడ్ కోరారు.ఈ సభలో దళిత,గిరిజన రిక్లరేషన్‌ను ప్రకటించడం జరుగుతుందని అధికసంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని అయన కోరారు.

కొడంగల్ శాసనసభ్యులుగా రేవంత్‌రెడ్డి తరపున గాంధీభవన్‌లో మండల అప్లికేషన్ అందజేత

కొడంగల్ కాంగ్రెస్‌పార్టీ తరపున శాసనసభ్యులుగా పోటీ చేసేందుకు టికెట్ కోసం గాంధీ భవన్‌లో రేవంత్‌రెడ్డి తరపున మండల నాయకులు పత్రాలను అందించడం జరిగింది.కార్యక్రమంలో నర్సిములుగౌడ్, జయకృష్ణ,వెంకట్రాములుగౌడ్,రాజేష్‌రెడ్డి,రాంచంద్రరెడ్డి, పాల్గోన్నారు.

బంజారాల సమస్యలను పరిష్కరించాలని మంత్రులకు విజ్ఞప్తి

మంత్రి సత్యవతి రాథోడ్‌ను ఆమె నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న జిల్లా ఆల్ ఇండియా బంజారా సంఘం అధ్యక్షుడు నానావత్ రెడ్యానాయక్ తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆల్ ఇండియా బంజారా సంఘం అధ్యక్షుడు పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్ గురువారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డితో పాటు మరో మంత్రి సత్యవతి రాథోడ్‌లను మర్యాదపూర్వకంగా వేర్వేరుగా కలిసి బంజారాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. బోయిన్‌పల్లిలోని మంత్రి మల్లారెడ్డిని కలిసిన తర్వాత నగరంలోని మంత్రి సత్యవతిరాథోడ్ నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి సమస్యలను విన్నవించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు మల్లారెడ్డి, సత్యవతి రాథోడ్‌లు నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన రెడ్యానాయక్‌కు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫీర్జాదీగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, కార్పొరేటర్ సుమన్ నాయక్, సుబాష్ నాయక్, సంఘం ప్రధాన కార్యదర్శి శంకర్ నాయక్, సంఘం ప్రతినిధులు డిఎస్. నాయక్, రవి నాయక్, సోమ్లానాయక్, రాము నాయక్, కాశీరామ్ నాయక్, శక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సహకారంతో బోరువేల్ ఏర్పాటు

బొంరాస్‌పేట్,ఆగస్టు24,ప్రభాతవార్త : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఇచ్చిన మాటప్రకారం బొంరాస్‌పేట్ మండలం మేడిచేట్టు తాండ గ్రామ పంచాయతీ బోడబండాతాండలో తాగునీటి సమస్యను పరిష్కరం కోసం ఎమ్మెల్యే సహకారంతో నూతనంగా బోరువేల్ వేయడం జరిగింది.గ్రామప్రజలు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మేల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్,మండల ఉపాధ్యాక్షులు లక్ష్మణ్ నాయక్,వార్డుసభ్యులు తదితరులు పాల్గోన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

కొడంగల్,ఆగష్టు 24ప్రభాతవార్త : కొడంగల్ మండలంలోని చిన్ననందిగామ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రేస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.గురువారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి స్వగృహంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రేస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలతో ఎమ్మెల్యే వారిని బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ది పనులకు ఆకర్శితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలారీ మల్లేష్,ఎల్‌ఐసీ విజయ్‌కుమార్,వార్డు సభ్యులు బాల గౌడ్,సిద్దు,శంకర్,నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలు నకిలీ ,మోసపూరిత లోన్‌యాప్‌లతో జాగ్రత్తగా ఉండండి

-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

నకిలీ లోన్ యాప్‌లలో లోన్ తీసుకొని మోసపోవడమే కాకుండా వారి ద్వారా వివిధ రకాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటారని విషయాన్ని జిల్లా ప్రజలు ముందుగానే గ్రహించి లోన్ యాప్స్ జోలికి వెళ్లవద్దని ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. గురువారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ....ఆన్‌లైన్ యాప్‌లో లోన్ తీసుకొని ఫోన్ నెంబర్ మార్చి లోన్ కట్టకుండా ఉండవచ్చు అపోహతో గాని ఆన్ లైన్‌లో లోన్ తీసుకుంటే ఎవరికి తెలియని భ్రమలో ఉండి మాత్రం లోన్ తీసుకుంటే వారు యొక్క ఫోన్‌లోని విలువైన సమాచారం మీకు తెలియకుండానే సేకరిస్తారు.నకిలీ లోన్ యాప్ ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకొన్ని వారి యొక్క ఫోన్‌లో కాంటాక్ట్స్ తస్కరిస్తారు.లోన్ తీసుకునే సమయంలోనే చెప్పిన వడ్డీ మరియు వసూలు చేసే సమయంలో వడ్డీ రేట్లు ఎక్కువ చేసి చూపిస్తారని.లోన్ యాప్ వాళ్లు చెప్పిన వడ్డీ రేట్లతో ప్రజలు లోన్ కట్టనట్లైతే వాళ్లు మీ ఫోన్‌లో సేకరించిన సమాచారం ఆదారంగా మీ ఫోటోలను అసభ్యంగా మార్చి పరిచయస్తులకు పంపి భయబ్రాంతులకు గురిచేస్తారని తెలిపారు.ఇలాంటి సందర్భాల్లో లోన్ తీసుకున్న వాళ్లు ఎం చేయాలో అర్థం కాక లోన్ కట్టడం కోసం నానా ఇబ్బందులు పడటం జరుగుతుంది.మరి కొందరు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం కూడా వుందని కావున ప్రజలు లోన్ యాప్స్‌లతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. లోన్‌యాప